సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 20 మే 2024 పేజీలు 8

## బీసీల రిజర్వేషన్లు పెంచకుంటే

# స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎన్నికల వాగ్దానం ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 20 శాతం నుండి 42 శాతం నకు పెంచిన తర్వాతనే ఎలక్షన్లు నిర్వహి ంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృాష్ణయ్య డిమాండ్ చేశారు. కుల గణన జరపకుండా బీసీ రిజర్వేషన్లు పెంచకుండా ఏవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు జూన్ నెలాఖరుకు జరువుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం బషీర్బాగ్ ,ప్రెస్ క్లబ్లో బీసీ సంఘం నాయ కులు రాజేందర్ ముదిరాజ్, శ్రీని వాస్, కృాష్ణమూర్తి ,అనంతయ్య, భాగ్యలక్ష్మి, జ్యోతి ,బలరాం, పర్వతాలు తదితరలతో కలిసి ఆయన మాట్లాడారు... బీసీ రిజర్వే షన్లు పెంచకుండా ఎన్నికలకు పోతే రాష్ట్రాన్ని అగ్నిగుం డంగా మారు స్తామని హెచ్చరిం చారు. రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాలలో కుల గణన జరిపి రిజర్వే షన్లను పెంచాకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహి స్తామని ప్రచారం నిర్వహిస్తూ అందరి అభిమానాన్ని చోరగుం టున్నాడు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వాగ్దానాన్ని తుంగలో తొక్కి ,ఎన్నికలు నిర్వహిం చేందుకు సన్నాహాలు నిర్వహి స్తుండటం ఆశ్చర్యకరంగా ఉందని ధ్వజమె త్తారు. రిజర్వేషన్ల పెంపుకు సుప్రీంకోర్టు తీర్పు ఆటంకంగా మారింది అంటూ పత్రికలలో లీకులను ఇస్తూ... బీసీలను మోసగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను తాము అడ్డుకుంటామని వెల్లడించారు. బీసీలకు హామీ ఇచ్చేటప్పుడు సుప్రీంకోర్టు తీర్పు తెలవదా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. 2014లో సైతం ఆనాటి

మిగతా 4లో

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్

# పేదల పాలిట వరం

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: హస్తినవురం డివిజన్ పరిధిలోని నందనవనంకు చెందిన రమేష్ మోకాళ్ళ నొప్పుల సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి కలిశారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయించారు.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాబై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరైనాయి..ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో అనిత,మున్నా యాదవ్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని

# ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని అన్ని క్లీనిక్స్,పాలీ క్లీనిక్,ల్యాబ్,ఆసుపత్రులు,వెల్నెస్ సెంటర్లు, ఫిజియోథెరపి సెంబర్లు,కంటీ ఆసుపత్రులు తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,ఆర్. ఎం.పి.,పి.ఎం.పి. వైద్యులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకూడదని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోని అన్ని ఆసుపత్రులు తప్పని సరిగ్గా నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించని ఆసుపత్రులపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్లినికల్ ఏస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ సమావేశమునకు చైర్మన్ హోదాలో హాజరైన కలెక్టరు, ప్రైవేట్ క్లీనిక్కులు, పాలీ క్లీనిక్స్లు,హాస్పిటల్స్ నడిపేవారు తప్పనిసరిగ్గా నియమ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా స్థాయి క్లినికల్ ఏస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కమిటీ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని క్లినిక్కులు, పాలీ క్లినిక్కులు,ల్యాబ్లు, హాస్పిటల్స్,వెల్నెస్ సెంటర్లు, ఫిజియోథెరపి సెంటర్లు, కంటి క్లీనిక్కులు తప్పనిసరిగ్గా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. జిల్లాలోని ఆయుర్వేద,యునాని,హోమియో,సిద్ధ, యోగా, నేచురోపతివంటి అన్ని హాస్పిటల్స్, ,క్లినిక్కులుకూడా తప్పనిసరిగ్గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని,లేనిచో పెనాలిటీ,సీజ్ చేయడమే,అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆర్.ఎం.పి.,పి.ఎం.పి. వైద్యులు తమ పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకూడదనివారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, ఇంజెక్షన్లు, సెలైన్లు పెట్టరాదని, ఆల్లోపతి వైద్యం చేయ రాదని, వారి దగ్గర మందుల నిల్వ ఉంచుకోరాదని ఆయన చెప్పారు.

మిగతా 4లో

## ప్రజా సమస్యల


# పరిష్కారమే నా లక్ష్యం

### కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎల్లప్పుడూ ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భవిష్యత్ కార్యాచరణ ఉండబోతుందని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, తమ తమ సమస్యలని తెలియజేయడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన కే. ఎస్.ఆర్, పరిష్కారం చూపిస్తానని చెప్పారు.

## అల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం అలంపూర్ అధ్యక్షుడిగా పులికల్ శశి వర్మ తేజ



**మేజర్ న్యూస్ ఐజ :** ఐజ మండలం పులికల్ గ్రామానికి చెందిన టి శశివర్ణ తేజని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆదివారం ఐజ పట్టణంలో స్థానిక అర్ అండ్ బి గెస్ట్ హౌజ్ పక్కన గ్రౌండ్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఏకగ్రీవంగా అలంపూర్ నియోజకవర్గం అధ్యక్షునిగా ఎన్నుకున్నారు అలాగే అన్ని మండలాలు కమిటీలు గ్రామ కమిటీలు సంఘం బలోపేతానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆలోచనలను ప్రతి విద్యార్థి దృష్టికి తీసుకెళ్లాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో మాచర్ల ప్రకాష్, మోజేష్, మరియు పులికాల్ అల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు అశోక్, యం. యువరాజ్, పి.అనిల్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ గ్రామం లోని నిరుపేద కుటుంబానికి చెందిన బుడగ జంగం చంద్రమ్మ అనారోగ్య కారణంగా ఆరోగ్యం క్షీణించి మరణించడం జరిగింది వీరు నిరుపేదలైన కారణంగా జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ గారు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఏ చిన్న కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఏ కష్టం వచ్చినా స్పందిస్తానని వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి తక్షణమే స్పందించి మట్టి ఖర్చుల నిమిత్తము. ఆదివారం నాడు. కృష్ణయ్య పద్మమ్మ గార్లకు. 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపుల ఆంజనేయులు, అమీర్ పాష నతి కురుమయ్య . బంద్రవల్లే రాములు, కావలి చిన్న హనుమంతు, హరిజన్ జట్టి, హరిజన్ నర్సింలు రమేష్ గోపాల్ . జంగాల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002-2003 పదవ తరగతి బ్యాచికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం నిర్వహకులు ప్రశాంత్ శర్మ, గుండె రమేష్ గౌడ్ , ఖలీల్, రామకృష్ణ, ఆంజనేయులు, గణపతిల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. చాలా ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకుంటూ పాటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల, మహబూబ్‌నగర్ పదవ తరగతి బ్యాచ్ 2004-05




**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మోడల్ బేసిక్ హైస్కూల్ నందు మే 19, 2024(ఆదివారం) రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో ముఖ్య అతిథిగా ప్రస్తుత స్కూల్ గౌరవనీయులైన HEAD MASTER M A BASITH sir Garu మరియు 2004-05 సంవత్సరపు ఉపాధ్యయులు అయిన శ్రీ కిషన్ గౌడ్(Rtd HM) గారు, శ్రీ రవీందర్ గౌడ్ గారు, శ్రీ ఆశీర్వాదం గారు, శ్రీ మాణిక్యప్రభు గారు, శ్రీ గోపాల్ గారు, శ్రీ అబ్దుల్ నబీ గారు, శ్రీమతి పెర్సిస్ గారు, శ్రీమతి దేబోరా గారు మరియు పూర్వ విద్యార్థులు అందరూ కుటుంబ సమేతంగా అందరూ కలసి వారి యొక్క చిన్న నాటి పాఠశాల జ్ఞాపకాలను. గుర్తు చేసుకునీ రోజంతా ఆనందంగా గడిపారు.

# పుచ్చలపల్లి సుందరయ్య చూపిన మార్గంనేటికీ ఆదర్శం

### - సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి
### - డి ఈశ్వర్ సిపిఎం జిల్లా నాయకులు





**మేజర్ న్యూస్, పెంట్లవెల్లి :** పెంట్లవెల్లి మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత నమ్మిన ఆశయం సిద్ధాంతం కోసం చివరిదాకా కమ్యూనిస్టు పార్టీ లో కొనసాగిన నిస్వార్థపరుడు నిరాడంబరుడు తన ఆస్తి మొత్తం ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ కోసం అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. దున్నే వాడికి భూమి కావాలని, వెట్టి చాకిరి విముక్తి కావాలని తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాన్ని నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి గ్రామ స్వరాజ్యాలు నిర్వహించినటువంటి ఘనత ఆయనదని అన్నారు. ప్రజా పోరాటాలు కార్మిక పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్ హనుమంతు, ఎల్ల గౌడు, తిమ్మ స్వామి, బాలస్వామి, సుల్గిరి లక్ష్మయ్య, రామకృష్ణ, ఖలీల్, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా నాయకురాలు శివ లీల, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, శ్రీనివాసులు, మహేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత బెల్లం అమ్మకాలు చేస్తే పీడీ యాక్ట్ అమలు

### - డిసియంతో సహ నల్ల బెల్లం పట్టివేత- కేసు నమోదు - ఎక్సైజ్ సిఐ రమణయ్య



**లింగాల,మేజర్ న్యూస్ :** నిషేధిత నాటుసారాకు ఉపయోగపడే బెల్లం అమ్మకాలు చేస్తే చట్ట ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తూ కేసు నమోదు చేస్తామని ఎక్సైజ్ సిఐ రమణయ్య హెచ్చరించారు.ఆదివారం స్టేట్ టాస్క్ ఫోర్స్ హైదరాబాద్ బి టీమ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున రూట్ వాచ్ నిర్వహించారు. ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో శాయిన్ పేట గ్రామంలో 209 బస్తాలు అంటే 6270 కిలోల నల్ల బెల్లంతో ఒక డీసీఎంను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి బెల్లం తీసుకొస్తున్నట్లు సమాచారం అందడంతో దారి కాచి పట్టుకుని డీసీఎం తో సహా బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జూలూరి ప్రసాద్, వెంకటస్వామి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. సారా తయారీకి వాడే బెల్లం వ్యాపారాలు నిర్వహించిన, సారా తయారు చేసి క్రయ విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెల్కపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై జనార్ధన్, ఎస్సై బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ తో బీఆర్ఎస్‌కు నష్టం



**డబ్బుల కోసం బ్లాక్‌మెయిలింగ్ చేశాడు..**
**ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్**
**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే19)మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ తో వైరా నియోజవర్గంలో బీఆర్ఎస్‌కు తీవ్రనష్టం జరుగుతుందని సింగరేణి ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్ విమర్శించారు.ఆదివారం సింగరేణిలో విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ తప్పుడు నివేధిక ఆధారంగా వైరా సీటు పొందిన మదన్‌లాల్ ఆయన వైఖరి మూలంగా ఓడిపోయారన్నారు.2014లో సీపీఎంలో ఉన్న మేము వైఎస్‌సీపీ అభ్యర్థిగా మదన్‌లాల్ వైరాలో నిల్చుంటే గెలుపుకు కృషి చేశామని,గెలిచిన తర్వాత గెలుపుకు కృషి చేసిన మాపై,ఇతర నేతలపై కేసు పెట్టించి ఇబ్బందులకు గురిచేశారన్నారు.తనను ఎమ్మెల్యే చేసి రాజకీయ బిక్షపెట్టిన నేత నేటి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నే మోసం చేసిన ఘన చరిత్ర మదన్‌లాల్ కు ఉందన్నారు. వైరా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ గ్రూపులను ప్రోత్సహించకుండా ప్రతి ఒక్కరికి సమప్రాధాన్యత ఇచ్చారన్నారు. మదన్‌లాల్ సూచించిన వ్యక్తి జడ్పీటీసీ, వైస్‌ఎంపీపీ,ఎంపీటీసీ పదవులను ఇచ్చారని గుర్తుచేశారు.మదన్‌లాల్ మాత్రం వైరా నియోజవర్గంలో గ్రూపులను ప్రోత్సహించి పార్టీని నాశనం చేశారని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికలలో డబ్బుకోసం ఎంపీ అభ్యర్థిని సైతం బ్లాక్ మెయిల్ చేయటానికి పూనుకున్నాడని దానికి సంబంధించి ఆధారాలు ఉన్నాయని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికలలో డబ్బు రాబట్టుకోవటానికి ప్రయత్నాలే తప్ప పార్టీ అభ్యర్థి విజయానికి ప్రచారం చేసిన దాఖలాలు లేవన్నారు.తన తప్పులను కప్పిపుచ్చుకోవటానికి పార్టీకోసం కష్టించే వారిపై తన బాకాలతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌ను సస్పెండ్ చేస్తేనే నియోజవర్గంలో బీఆర్ఎస్‌కు పునర్‌వైభవం వస్తుందని,వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని కేసీఆర్, కేటీఆర్‌లను కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల వైరా ఇంచార్జీగా నియమితులైన లాకావత్ గిరిబాబు తెలంగాణ ఉద్యమంలో చురుకురుగా పాల్గొని, ప్రభుత్వ ఉపాధ్య వృత్తిని వదులుకొన్నారని తెలిపారు. 2018లో బీఆర్ఎస్ లో చేరిన లాకావత్ గిరిబాబు నేటి వరకు పార్టీ కోసం పని చేస్తున్నాడని తెలిపారు. లాకావత్ గిరిబాబును ఎమ్మెల్సీ ఎన్నికలకు వైరా నియోజవర్గ ఇంచార్జీ నియమిస్తే దానిని తప్పుపట్టటం అవివేకమన్నారు.ఈ సమావేశంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్,మాజీ సర్పంచ్‌లు బానోత్ కుమార్,మాలోత్ కిషోర్,ఆంగోత్ మత్రు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి వేడుకలు.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్**:-దేశంలో విప్లవ సాధనకు మార్గాన్ని వ్యూహాన్ని నిర్దేశించి మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నేపథ్యంలో నాయకత్వం వహించి ఆనాటి ప్రజల పోరాటాల చరిత్రను నమోదు చేసి భవిష్యత్తు తరాలకు అందించిన పోరాటయోధుడు కామ్రేడ్ స్వర్గీయ సుందరయ్య అని పేర్కొన్నారు.పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం కామ్రేడ్ స్వర్గీయ రామ్ శెట్టి పుల్లయ్య భవనం నందు సుందరయ్య చిత్ర పటానికి మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పార్టీ నాయకుల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని భీమవరం గ్రామంలో గల సిపిఎం పార్టీ కార్యాలయం నందు సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్ష నాయకునిగా శాసన సభ్యునిగా చట్ట సభలలో ప్రజా సమస్యల పట్ల లోతైన చర్చ జరిపి చట్ట సభలను వర్గ పోరాటాలకు ఏ రీతిగా ఉపయోగించు కోవాలో చూపిన నాయకులు సుందరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సగు ర్తి సంజీవరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు,దూదిగం బసవయ్య, శ్యామలరావు,సుబ్బారెడ్డి,గొల్ల పూడి కోటేశ్వరరావు,నల్లమోతు హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు మూడు కుట్టుమిషన్లు వితరణ

వైరా.సూర్యమేజర్ న్యూస్:మహిళలకు ఉపాధి కల్పన లో భాగంగా మూడు కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందని వాటి ద్వారా జీవనోపాధికి కావాల్సిన ఆదాయాన్ని సమకూర్చుకోవాలని తద్వారా వారి యొక్క బావి భవిష్యత్తు నిర్మాణానికి బాటలు ఏర్పరచుకోవాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక బాలాజీ టవర్స్ నందు పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు దాతృత్వంతో బానాపురం, వైరా తాడిపూడికి చెందిన మహిళలకు 21 వేల రూపాయలు విలువ చేసే 3 కుట్టు మిషన్లు పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఉపాధ్యక్షులు లయన్ చౌడవరపు భద్రి నారాయణ, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు, మరికంటి రాంగోపాల్, కొమిరిశెట్టి శ్రీధర్, జి.నాగేశ్వరరావు, బండారు రామారావు మహిళలు తదితరులు పాల్గొనినారు.




## కుందా సావిత్రి సేవా సమితి ఉచిత హోమియో హాస్పిటల్ కి మైక్ సెట్ వితరణ



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

కుందా సావిత్రి సేవా సమితి ఆధ్వర్యంలో నడపబడుతున్న హోమియో క్లినిక్ కు మధిర మండలం ఇల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శైలకుమారి, మూర్తి దంపతులు మైక్ సెట్ వితరణ చేశారు. మధిర బైపాస్ రోడ్ లో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న కుందా సావిత్రి ఉచిత హోమియో హాస్పిటల్ నందు ఎన్నో రుగ్మతలకు అనారోగ్య సమస్యలకు మందులు ఉచితంగా అందిస్తూ సేవ చేస్తున్న హోమియో క్లినిక్ భవన నిర్మాణ దాత కుందా కోటేశ్వరావు కుమారుడు కుందా నాగభూషణంకి ఆదివారం సదరు మైక్ ను అందజేశారు.ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు సంక్రాంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతలు, వాలంటీర్ల సహకారంతోనే ఉచిత హోమియో హాస్పిటల్ నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. హాస్పిటల్ అవసరాలకు సకాలంలో స్పందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు, హాస్పిటల్ నిర్మాణదాత కుందా నాగభూషణం, హోమియో హాస్పిటల్ నిర్వాహకులు కిలారు కామేశ్వరరావు, సంక్రాంతి శ్రీనివాసరావు, కడియాల కుటుంబరావు, వాలంటీర్లు షేక్ ఫరీదు, చేదే శ్రీనివాస్, మోహన్, సుగ్గల రామకృష్ణారావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చేదే సతీష్, బాచి తదితరులు పాల్గొన్నారు.

## వైరా రిజర్వాయర్ లో వైభవంగా గంగమ్మ జాతర



వైరా .సూర్య మేజర్ న్యూస్:వైరా రిజర్వాయర్ వర్షాలతో తొందరగా నిండి ఎప్పుడు కళకళలాడాలని, వైరా చెరువు ఆయకట్టు రైతులు మరియు మత్స్యకారుల చేపల వేట త్వరలో కొనసాగాలని వారి జీవితాల్లో వెలుగులు నింపాలని వైరా మత్స్యకారుల లిఆధ్వర్యంలో ఆదివారం వైరా చెరువు కట్ట దగ్గర ఉన్న గంగమ్మ గుడి దగ్గరికి వెళ్లి గంగమ్మకు సారె సమర్పించి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మత్స్యకారులు బడ్డీకొట్టు సైదులు, బస్వాపురం ఖాదర్, బోయినపల్లి వెంకటేశ్వర్లు, చెరుకు సీతారాములు, వసంత కృష్ణ, మోటపోతుల భద్రాచలం తదితరులు మత్స్యకారులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైరా లైన్స్ క్లబ్ నూతనఅధ్యక్షునిగా చింతలపూడి నియామకం

### కార్యదర్శిగా అబ్బూరి రమేష్.





వైరా.సూర్యమేజర్ న్యూస్ లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర అధ్యక్షతన స్థానిక బాలాజీ టవర్స్ నందు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం నిర్వహించి 2024-25 లయన్ స్టిక్ సంవత్సరానికి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కొల్ల రాంబాబు, కార్యదర్శిగా అబ్బూరి రమేష్, కోశాధికారిగా మరికంటి రాంగోపాల్, ఏకగ్రీవంగా ఎన్నికకాగా కార్యక్రమంలో పాల్గొన్న ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపమురళీకృష్ణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ క్లబ్ యొక్క సేవా కార్యక్రమాల ద్వారా మరింత పేరు తీసుకు రావాలని అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేల కృషి చేయాలని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, జిఎంటి కోఆర్డినేటర్ యు.శ్యాంబాబు రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కార్యదర్శి అబ్బూరీ రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కొల్ల రాంబాబు చింతనిప్పు వెంకటయ్య, మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ,నూకల ప్రసాద్, నూకల వాసు, రాయపూడి వెంకటేష్ ,చెరుకూరి శ్రీనివాసరావు, దావులూరి నాగేశ్వరరావు, పులి కృష్ణార్జునరావ్, రంగా రమేష్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సత్కరించిన
# తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి బృందం ప్రత్యేకంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ్మను మర్యాద పూర్వకంగాకల్సి రాష్ట్రంలో ప్రభుత్వ పెన్షనర్లు ఆరోగ్యరీత్యా పడుతున్న ఇబ్బందుల గురించి, పెన్షనర్లు పడుతున్న బాధల గురించి ప్రత్యేకంగా వినతిపత్రం అందజేసి, తమ గోడును రాష్ట్ర మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కె. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి టి. సుభాకర్‌రావు, సలహాదారులు జి. పూర్ణచందర్‌రావు, డి. సుధాకర్, ఫైనాన్స్ సెక్రెటరి బి.ఎన్.వి.వి. కృష్ణ ప్రసాద్ తదితరులుకల్సి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్ల ఆరోగ్యం క్షిణించిపోయి,ప్రైవేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలను పొందలేక అనారోగ్యం బారినపడుతు న్నారని,గత కొన్ని ఏళ్లుగా పెన్షనర్స్ అసోసియేషన్ తరపున దేశమంతటా క్యాష్‌లెస్ సౌకర్యంను అమలు చేయాలంటూ డిమాండ్ చేసినప్పటికి,రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పెన్షనర్లపట్ల సానుభూతిని కనబర్చడంలేదని వారు ఆవేదనను వ్యక్తంచేశారు. పెన్షన్‌దారులకు, వారిపై ఆధారపడిన వారికి వైద్య చికిత్సను మరింత విస్తరించాలని, అన్ని రకాల ఆసుపత్రుల్లో కుటుంబ సభ్యులకు వర్తింపజేయాలని,మొదటి వేతన సవరణ 1000 మేరకు కోరస్ ఫండ్ ఇవ్వాలని తెలంగాణ మిషన్ సిఫారసు చేసిందని వారు గుర్తు చేశారు. రాష్ట్ర నగదు రహిత చికిత్స వ్యయాన్ని భరించేందుకు కోట్లను సృష్టించాలని, దీన్ని తీసివేయ డంవల్ల ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు,వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ప్రతినెల,జోడిం చడంద్వారా, ప్రతి ఉద్యోగి,పెన్షనర్‌నుంచి ఒక శాతం ప్రాథమిక చెల్లింపు,పెన్షన్ ప్రభుత్వంవైపునుంచి సమాన మొత్తంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. పి.ఆర్.సి. ఈ సిఫార్సును సూత్రం ఆమోదించిందని,ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసిందని, ఈ విషయంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని తమకు తగిన న్యాయం చేయాలన్నారు. ఏయిడెడ్ ఇనిస్టిట్యూషన్స్‌లో రిటైర్ అయిన ఉద్యోగులుకూడా మీ దృష్టికి తీసుకువస్తున్నామని, విశ్వ విద్యాలయాలు, మార్కెట్ కమిటీలు, మున్సిపాలిటీలు, ఇతర పాక్షిక ప్రభుత్వం, ఉద్యోగులు ఆరోగ్య పథకంలో సంస్థలు కవర్ చేయబడవని,వారుకూడా వారి గీసారని,ప్రభుత్వ ఖజానానుంచి జీతాలు,పెన్షన్లు పాలించబడతాయని, ప్రభుత్వ సర్వీస్ రూల్స్ అన్ని ఆచరణాత్మక ప్రయోజనాలకోసం వారు ప్రభుత్వ ఉద్యోగులు, వారు తమ జీవితంలోని ప్రధాన భాగాన్ని పాక్షిక, సేవకే అంకితం చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ.హెచ్.ఎస్. కిందకు తీసుకురావడానికి దయచేసి, ఆదేశాలు జారీ చేసి,ఇక్కడి పెన్షనర్లు అనారోగ్యంనుంచి కాస్త కోలుకుంటారని, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు తగిన చేయూతను ఇస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకూడ పెన్షనర్లు,వారి జీవిత భాగస్వాముల కుకూడ నగదు రహిత చికిత్సను అందించి పెన్షనర్ల జీవితాల్లో సరికొత్త వెలుగును నింపాలని ఆశిస్తున్నట్లు వారు రాష్ట్ర మంత్రి దామోదరం రాజనర్సింహ్మకు అందజేసిన వినతిపత్రంలో ప్రత్యేకంగా తాము ఏదుర్కొంటున్న గోడును విన్నవించారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో ఉండాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మవారి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని, శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ఈ వార్షికోత్సవ వేడుకల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ లోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కే.ఎస్.ఆర్ ని శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 23వ తారీఖున జరగబోవు ఆలయ వునఃప్రతిష్టాపనంతర ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని, ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.



## నాంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఏన్నికల అనంతరం బి.ఆర్.ఎస్.సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి టి. పద్మారావుగౌడ్ ప్రత్యేకంగా నాంపల్లి నియోజకవర్గం బి.ఆర్.ఎస్. పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రత్యేకంగా టి. పద్మారావుగౌడ్‌కు ఘన స్వాగతం పలికి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఆనంద్‌కుమార్‌గౌడ్ కూతురు ప్రియాంక గౌడ్,బి.ఆర్.ఎస్. నేత ప్రదీప్ అగర్వాల్,ఆయన కుటుంబ సభ్యులుకూడ ప్రత్యేకంగా పద్మారావు గౌడ్‌నుకల్సి అభినందనలు తెలియజేశారు.

# బీసీల రిజర్వేషన్లు పెంచకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం

**మొదటి పేజీ తరువాయి :**

గవర్నమెంట్ కు వ్యతిరేకంగా పోరాడి, సుప్రీంకోర్టు తీర్పును పక్కకు పెట్టి 34% రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపామని గుర్తు చేశారు. రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలంటే బీసీల లెక్కలు తీయండి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లను పెంచితే సుప్రీంకోర్టు తీర్పును అధిగమించవచ్చున నీ సలహా ఇచ్చారు. అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించేందుకు కేంద్ర ప్రభుత్వంపై అన్ని పార్టీలు ఒత్తిడి తేవాలని చెప్పారు. పార్లమెంటులో బిల్లు పెడితే మద్దతు తెలిపేందుకు బిజెపి తప్ప దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పార్టీలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి చట్టం చేయండి లేదా తీర్మానం చేసి పార్లమెంటులో బిల్లు పెట్టాలని అన్నారు. అగ్రకులాలకు రిజర్వేషన్ పెంచినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఒకేరోజు రెండు సభలలో బిల్లును పెట్టి ఆమోదించడం చూసామని అన్నారు. తమకు రిజర్వేషన్లు కావాలని ఏ అగ్రకుల నాయకుడు అడగకపోయినా రిజర్వేషన్లు కల్పించిన నేతలు, బీసీల రిజర్వేషన్లలో సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపటం సిగ్గుచేటని పేర్కొన్నారు. కనుక వెంటనే బీసీల లెక్కలు జరిపి రిజర్వేషన్లు పెంచినాకనే స్థానిక సంస్థల ఎలక్షన్లు జరపాలని ఆర్ కృష్ణయ్య ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటాం

**మొదటి పేజీ తరువాయి :** ప్రైవేట్ హాస్పిటల్స్,నర్సింగ్ హోంలలో ఆయూష్ వైద్యులను డ్యూటీ మెడికల్ ఆఫీసర్‌గా కాని వైద్యం చేయుటకు కానీ నియమించుకోకూడదని, నియమించున్నచో చట్ట ప్రకారం అటువంటి హాస్పిటల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. విదేశాల్లో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పని సరిగ్గా ఎఫ్.ఎం.జి. ఇ. టెస్టులో ఉత్తీర్ణులై తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోని తర్వాతనే ప్రాక్టీస్ కానీ హాస్పిటల్స్‌లో పనిచేయడంగాని చేసుకోవాలని ఆయన చెప్పారు. చాలా మంది విదేశీ వైద్యులు పరీక్షా పాస్ కాకుండానే హాస్పిటల్స్‌లో పనిచేస్తున్నారని,ప్రాక్టీస్‌కూడా చేస్తున్నారని, మా దృష్టికి వచ్చిందని, మా ప్రత్యేక బృందాల తనిఖీలో వైద్యులు పాస్ కాకుండా తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ లేకుండా పనచేస్తున్నట్లయితే ఆ హాస్పిటల్స్ యాజమాన్యంపై,వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి వైద్యుడు కూడా ప్రిస్కిప్షన్ లేజిబుల్ గా మాత్రమే రాయాలని ఆయన కోరారు. ప్రతి క్లినిక్,పాలీ క్లినిక్,నర్సింగ్ హోమ్,హాస్పిటల్స్,ఆయూష్, క్లినికల్,పాలీ క్లినిక్ ఆసుపత్రులవారు వారి వారి సెంటర్లలో వసూలు చేయూ ఫీజుల వివరములు తప్పనిసరిగ్గా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్ నందు బోర్డులు ఏర్పాటు చేయాలని, పాతబస్తీ అయితే ఉర్దులోకూడ ఏర్పాటు చేయాలన్నారు. ఆ ప్రకారంగానే రోగులనుంచి ఛార్జీలు వసూలు చేయాలని, అధిక ఫీజులు వసూలుచేస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రత,సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పని సరిగ్గా పాటించాలని ,వారి ఇనిస్టిట్యూట్‌లో పనిచేసే వైద్యులు వారి రిజిస్ట్రేషన్ నెంబర్లు, వారి వారి విద్యార్హతలుకూడా రిసెప్షన్‌వద్ద ప్రదర్శించాలని ఆయన కోరారు. ప్రతి హాస్పిటల్స్,నర్సింగ్ హోమ్‌వారు నిర్ణయించుకున్న రేట్స్ ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటివారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని,లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో సిజెరియన్ రేట్ ఏక్కువగా ఉంది కాబట్టి, తప్పనిసరిగ్గా ఇండికేషన్ ఉన్న కేసులకుమాత్రమే సి -సెక్షన్ కాన్పులు చేయాలని, అనవసరంగా ఇండికేషన్ కాకుండా సి-సెక్షన్ కాన్పులు చేస్తే వైద్య అధికారులు కేసు అడిట్ చేసి అనవసరంగా సి సెక్షన్ చేసిన హాస్పిటల్స్‌పై తగిన చర్యలు ఉతీసుకుంటామన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌కు రాసి సదరు వైద్యులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఎం.టి.పి. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిబంధనలకు లోబడి ఇద్దరు డాక్టర్ల సమక్షంలో అబార్షన్ చేయాలని, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్ చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎల చేసిన అబార్షన్స్ వివరాలు జిల్లా వైద్య శాఖాధికారి కార్యాలయంలో అందించాలన్నారు. గైనకాలజిస్ట్,ఏ.ఆర్.టి.,సరోగసి లెవెల్-1 అండ్ 2 రిజిస్ట్రేషన్లు కల్గిఉన్న వారు మాత్రమే ఐవిఎఫ్. సెంటర్లు నడుపుకోడానికి అర్హులుఅని లెవెల్-1 అండ్ లెవెల్-2 సర్టిఫికేట్స్ లేనివారు ఐవిఎఫ్ సెంటర్ అని పేరు పెట్టుకోరాదని,ఆలా పెట్టుకున్నారని తమ ప్రత్యేక తనిఖీ బృందాలు గుర్తించినట్లయితే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వచ్చిన జబ్బుల గురించి, పేషంట్లకు తప్పని సరిగ్గా వారికి అర్థమయ్యే భాషలో వివరించాలని, జబ్బుకు అయ్యే ఖర్చులపైకూడా ముందుగానే వివరించాలని, రోగుల హక్కులు,బాధ్యతలు, ప్రతి ఆసుపత్రిలో తెలిపేవిధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో తనిఖీ బృందాలు నిరంతరం క్లినిక్కులు, ఆసుపత్రులను తనిఖీ చేస్తుంటాయని,తనిఖీ అధికారులు అడిగిన వెంటనే అన్ని రకాల ఆసుపత్రులకు సంబంధించిన సర్టిఫికేట్లు,సిబ్బంది వివరాలు,రేట్స్ టెబుల్స్ చూపించవలెనని ఆయన కోరారు. హదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి ప్రసంగిస్తూ జిల్లా కలెక్టర్‌గారి ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్,డయాగ్నోస్టిక్ సెంటర్,హాస్పిటల్స్,అయూష్ సెంటర్లనుకూడ తనిఖీ చేసి, నిబంధల ప్రకారంలేని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు కదిరివన్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి, డి.సి.పి. మనోహర్, ఐ.ఎం.ఏ. సిటీ బ్రాంచ్ సెక్రెటరి డా. మినహాజ్,జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు,మాస్ మీడియా అధికారులు రాములు, వేంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా ,మేజర్ న్యూస్.. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో ఆదివారం సోనియాగాంధీ నగర్ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శ్యామల బిక్షపతి, పలుగుల గోపాల్, తాండ్ర యాదగిరి, మైలారం బాల నరసింహ, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్పాల్ రెడ్డి, పావని మణిపాల్ రెడ్డి, చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమూరి మహేష్ గౌడ్, వంశరాజ్ మల్లేష్, సీతారాం రెడ్డి, రాములు యాదవ్, పలుగుల మహేందర్, బాల నరసింహ గౌడ్, సిద్దు గౌడ్, షాబాద్ దామోదర్ రెడ్డి, పలుగుల రమణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సాహిత్య విమర్శలో నిష్పాక్షిక విశ్లేషణ పెరగాలి

## సారస్వత పరిషత్తు అధ్యయన శిబిరంలో వక్తలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలుగు సాహిత్య విమర్శలో నిష్పాక్షికమైన విశ్లేషణ పెరగాలని వక్తలు అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో సాహిత్య విమర్శ అధ్యయన శిబిరం జరిగింది. తెలంగాణ వివిధ ప్రాంతాల నుంచి ఈ శిబిరంలో పాల్గొన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన రోజంతా జరిగిన శిబిరంలో పలువురు విమర్శకులు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగాలు చేశారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ ప్రాచీన కాలం నుంచి తెలుగు భాష, సాహిత్య పరిణామ వికాసాల్లో సాహిత్య విమర్శ ఎంతో ప్రాధాన్యం వహించిందన్నారు. ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎస్వీ రామా రావు ప్రధానోపాన్యాసం చేస్తూ 1875 సంవత్సరంలో కందుకూరి వీరేశలింగం రచించిన విగ్రహ తంత్ర విమర్శనము అనేది మొట్టమొదటి విమర్శా గ్రంథం అని అన్నారు. అప్పటినుంచి నేటి వరకు వెలువడిన పలు విమర్శా గ్రంథాలు, విమర్శకులను గురించి వివరించారు. ప్రాచీన సాహిత్యంలో విమర్శ పలు రూపాల్లో ఉందని ప్రముఖ సాహితీవేత్త ఆచార్య మసన చెన్నప్ప వివరించారు. విమర్శ, వ్యాఖ్యానం ,సమీక్ష, సాహిత్య చరిత్ర,పరిశోధన ల మధ్య భేద సాదృశ్యాలను గురించి తెలంగాణ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి ప్రసంగించారు. విమర్శ ధోరణుల గురించి ఎమ్మెస్కో బుక్స్ సంపాదకులు డాక్టర్ డి. చంద్రశేఖరరెడ్డి ,ఆధునిక సాహిత్య విమర్శ వికాసం గురించి హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ వి.త్రివేణి ప్రసంగించారు. విమర్శరీతుల గురించి సిలికానాంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సి. మృణాళిని వ్యాసం పంపించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు.

# వెంకటగిరి లో ఆర్ఆర్ మొబైల్స్ ప్రారంభం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: స్థానిక యువకుడు రాహుల్ పటేల్ వెంకటగిరి లో ఆర్ఆర్ మొబైల్స్ ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగాలకోసం చూడకుండా స్వశక్తి తో ముందడుగు వేసి సొంతంగా వ్యాపారం ప్రారంభించి అభివృద్ధి చేసి తద్వారా పలువురికి ఉపాధి కల్పించడానికి తనవంతు కృషి చేస్తానని రాహుల్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యూసఫ్ గూడ, జుబ్లీహిల్స్ కి చెందిన బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కి చెందిన పలువురు నాయకులు, స్థానిక ప్రముఖులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొని రాహుల్ పటేల్ ని అభినందించారు.



# మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే సభ్యులు స్పందించాలి

## చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎన్ హెచ్ ఆర్ సి , డబ్లు ఈ సి నేషనల్ చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో మీనాక్షి ఫంక్షన్ హాల్లో సంస్థ ఐడి కార్డుల పంపిణీనీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మహ్మద్ మొయినుద్దీన్ సంస్థ సభ్యులను ద్దేశించి మాట్లాడుతూ... మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన వెంటనే సభ్యులు సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్,కోశాధికారి విలాసాగరం త్రివిక్రమ్ గౌడ్,రాష్ట్ర అధ్యక్షుడు సంపేట సుధాకర్,రెండు రాష్ట్రాల ఇంచార్జి గురూజీ సింగపూర్ శ్రీను,సెక్రెటరీ కుమ్మరి సంపత్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతకట్ల రవి,మహిళా వింగ్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి,ఎస్సి సెల్ అధ్యక్షుడు గనిపాక కుమార్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు విన్నకోట గోవర్ధన్,ములుగు జిల్లా అధ్యక్షుడు మనోజ్ కుమార్,సభ్యులు ఖాదర్ పాషా,మల్యాల నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# హరిప్రసాద్ మరణం బిఆర్ఎస్‌కి తీరని లోటు

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్ పేట్,మేజర్‌న్యూస్ : హరి ప్రసాద్ మృతి చాలా బాధాకరం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విచారం వ్యక్తం చేశారు. అమీర్ పేట లోని బుద్దా నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఆదివారం. వివేకానంద కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన దశదిన కర్మకు హాజరై హరిప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. పార్టీ కార్యక్రమాలకు ఎంతో ఉత్సాహంగా హాజరయ్యే హరిప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు అశోక్ యాదవ్, సంతోష్ కుమార్, కూతురు నర్సింహా, హరిసింగ్ తదితరులు ఉన్నారు.



# 'భారత్ ఆర్ట్స్'అన్నమయ్య నృత్యహేళ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః భారత్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు లలితారావు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో అన్నమాచార్య 616వ జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి.అభినవ నర్తకి అవార్డు, గాన శిఖరం అవార్డు, నాట్యకౌస్తుభ అవార్డు, గాన కిరణం అవార్డులను ప్రదానం చేసారు.నృత్యగురువులు-ప్రసాద్,నవ్య,జోసఫిన్,ఫనీల్,లక్ష్మిశ్రీ.ప్రియాంక,సాయి ిశివాని,మౌనిక శిష్యబృందం ఈ నృత్యహేళలో సందడి చేసారు.కోలేటి దామోదర్ గుప్త(మాజీ ఛైర్మెన్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్),డా.పసుమర్తి శేషుబాబు,చిరలేఖ అనిల్ ఆనంద్, డా.పద్మిని నాగులపల్లి,జేఎల్ శ్రీనివాస్.పద్మజ,లక్ష్మిసుచరిత,లక్ష్మిపూజ,స్వప్న-లతో పాటు మొత్తం 33మందికి పైగా నృత్యగురువులు అతిథులుగా పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన పదో తరగగతి విద్యార్థికి సన్మానం

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: సీబీఎస్సీ పది ఫలితాల్లో ఉత్తమ ఫలితం సాధించిన అన్ను సాయి భీమేశ్వర రెడ్డి ని బిజెపి జిల్లా స్పోక్స్ పర్సన్ కొలన్ సత్యనారాయణ సన్మానించారు. అన్ను జ్యోత్స్న, మల్లారెడ్డి కుమారుడు అన్ను సాయి భీమేశ్వర రెడ్డి ఎల్బి నగర్ బిర్లా ఓపెన్ మైండ్ లో సీబీఎస్సీ పది 2023-2024 ఏడాది లో చవిది ఫలితాల్లో 96.2% సాధించడం తో ఆదివారం జుబ్లిహిల్స్ లో బిజెపి జిల్లా స్పోక్స్ పర్సన్ కొలన్ సత్యనారాయణ విద్యార్థిని అభినందించి సన్మానించి అభినంది ంచారు. ఈ సందర్భంగా విదార్థి తల్లిదండ్రులను కూడా కొలన్ అభినందించారు.

### 'తెలంగాణ కళాజాగృతి' పురస్కారాల కోసం..ఎంట్రీలకు ఆహ్వానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్,శ్రీమహతి అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో సాంస్కృతిక సంబరాల సరాగాలు-'నృత్యార్చన'కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 31లోపు నృత్యగురువులు, నృత్యకళాకారులు/గాయనీ గాయకులు తమ ఎంట్రీలను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు పద్మవెంకటేశ్-93471 71588(తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్,అధ్యమక్షులు)/యం.రామదాసు- 94908 66302 లను సంప్రదించాలని కోరారు. నృత్యతరంగిణి-నృత్యార్చన, స్వరకోకిల-సంగీత సరాగాలు అవార్డులను ప్రదానం చేస్తామన్నారు.

# ఆటమ్‌ను సెలూన్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : హెయిర్ బ్యూటీ నెయిల్ సర్వీసులను సరి కొత్తగా అధిస్తూకస్టమర్స్ ను ఆకట్టుకుటున్న ఆటమ్న సెలూన్ ను చందానగర్ వాసులు కోసం అందుబాటులోకి తెచ్చింది. నగరంలోని చందానగర్ లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆటమ్న సెలూన్ బిసినెస్ హెడ్ శ్రీధర్ బాబు కలసి ప్రారంభించారు. ఆటమ్న సెలూన్ నిర్వహకులు బిసినెస్ హెడ్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ హెయిర్ బ్యూటీ, బ్రైడల్ నెయిల్ ఆర్ట్ వంటి అన్ని సర్వీసెస్ ను ఎక్సపర్ట్స్ తో అందిస్తున్నాం కస్టమర్లకు అందుబాటులో ఉండే విధంగా ప్రైజ్ క్వాలిటీ సర్వీస్ దృష్టిలో పెట్టుకొని ఓపెన్ చేశామని తెలిపారు.

# ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న ను గెలిపించండి

**-ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేయాలి**
**-భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -గత ప్రభుత్వ అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచడమే కాక నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్సీ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ఆదివారం పాల్వంచ పట్టణంలో కొత్తగూడెం ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త తుళ్లూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఖమ్మం,వరంగల్, నల్లగొండ పట్టా బద్దుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న జరగబోయే పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయంకై నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్రుల వద్దకు వెళ్లి మల్లన్న గెలుపు నియోజకవర్గ పట్టభద్రులకు ఎంత అవసరమో తెలపాలని సూచించారు. జర్నలిస్టుగా



పనిచేస్తున్న తీన్మార్ మల్లన్న గత ప్రభుత్వంపై అనేక పోరాటాలు చేశారని ఆయన వివరించారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే పట్టబద్ధుల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు, సిపిఐ రాష్ట్ర నాయకులు విశ్వనాథం,కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి.కృష్ణ,పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, మండల అధ్యక్షులు వెంకన్న గౌడ్,ఎల్ డీ ఎం బద్ది.కిషోర్, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా, ఐఎన్టియుసి జలీల్, ఎస్టీ నాయకులు భట్టు మురళి,ఎస్సీ నాయకులు రాము, జిల్లా,మండల నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను సివిల్ వైద్యశాల గా మార్చాలి

**బోడు గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేయాలి.**




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలంలో ఉన్న ఏకైక ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను సివిల్ వైద్యశాల గా మార్చాలని, బోడు గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేస్తున్నారు. మండలం పూర్తిగా గిరిజన కుటుంబాలను నివసించే ఏజెన్సీ మండలం. మండలంలో 164 హ్యాబిటేషన్లు కలిగి సుమారు 60 వేలకు పైగా జనాభా కలదు. మండలంలో టేకులపల్లి, ముత్యాలంపాడు, బేతంపూడి, సులానగర్, కోయగూడెం, బొమ్మనపల్లి,గంగారం, కొప్పు రాయి , బోడు, తడకలపూడి ఇతర గ్రామపంచాయతీలతో కలిపి మొత్తము 36 గ్రామపంచాయతీలుగా రూపకల్పన చేశారు. మండల శివారి గ్రామాలైన సిద్ధారం, మోట్లగూడెం, బర్లగూడెం, జంగాలపల్లి తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు వైద్యశాలకు రావాలంటే సుమారు రాను, పోను 80 కిలోమీటర్లు వస్తుంది. 60 వేలకు పైగా ఉన్న జనాభాకు ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల సరిపోదని, ఉన్న వైద్యశాలను సివిల్ వైద్యశాల గా మార్చాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సులానగర్ ప్రాథమిక వైద్యశాల కేవలము ప్రాథమిక చికిత్సకు మాత్రమే పనిచేస్తుందని, పూర్తి చికిత్స కోసం కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం తదితర పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది అంటున్నారు. ఈ పట్టణాలకు వెళ్లాలంటే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని ,మండల పరిధిలో సివిల్ వైద్యశాల ఉంటే గిరిజనుల కుటుంబాలకు ఉపయోకారంగా ఉంటుందని అంటున్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారిన గిరిజనులతలరాతలు మారట్లేదు అంటున్నారు. బోడు గ్రామంలో ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు చేస్తే గంగారము, కొప్పురాయి, బర్లగూడెం, కిష్టారం, లచ్చగూడెం తదితర పంచాయతీలకు చెందిన ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. ప్రస్తుతం ఉన్న సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను సివిల్ వైద్యశాలగా ఏర్పాటు చేస్తే ఖమ్మం, కొత్తగూడెం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు పరిశీలించి సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాలను సివిల్ వైద్యశాల కోసం, బోడు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల కోసం ప్రయత్నం చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాల్వలు తీశారు... చెత్తకుప్పలు మరిచారు

**-30వ వార్డులో పడకేసిన పారిశుద్ధ్యం**

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం అర్బన్ .సూర్య (మేజర్ న్యూస్ )-పట్టణ పరిధిలోని 30వ వార్డు మధురబస్తీ శ్రీరామ్ మెస్ లైన్ లో కాలువలు తీసి రోజులు గడుస్తున్నా ఇండ్ల ముందు వేసిన చెత్తకుప్పలను తీయడం మరిచారని,ప్రజలకు నిత్యం మంచినీటిని అందించడంలో విఫలం అవుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం మధురబస్తీలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని ప్రజాప్రతినిధులు ఎన్నికలు రాగానే డబ్బుల కోసం పార్టీలు మారడంలో ఉన్న శ్రద్ధ వార్డుల్లో పారిశుధ్య సమస్యల పరిష్కారంలో లేదని విమర్శించారు.కొంతమంది ప్రజాప్రతినిధులు,రాజకీయ పార్టీల నాయకులు వార్డులో పని చేయాల్సిన పారిశుధ్ధ కార్మికులతో ఇండ్లలో పనులు చేపించుకుంటున్నారని తద్వారా వార్డులో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు.గత ప్రభుత్వ హయంలో ప్రవేశపెట్టిన దళిత బంధు,డబుల్ బెడ్ రూం ఇళ్లు,పేదలకు ఖాళీ స్థలాల పంపిణీలో పెద్దఎత్తున అవినీతికి పాల్పడి కమీషన్లు దండుకొని అర్హత లేని వారికి సంక్షేమ పథకాలు వచ్చేలా చేశారని ఆరోపించారు.పూటకో పార్టీ మారి ప్రజాసమస్యలు గాలికి వదిలేసిన వారికి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర శంకర్,దాసరి ధన్ సింగ్,జై సింగ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

**-ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పర్చాలి**
**-ఏజెన్సీ పల్లెలలో పోలీసులకు కుంబింగ్ నిలిపివేయాలి**
**-కందగట్ల సురేందర్ ఉప్పరబోయిన రాంమ్మూర్తి**




కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరి సుగుణ అధ్యక్షతన సమావేశం ఆదివారం జరిగింది . ఈ సమావేశములో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు కందగట్ల సురేందర్ ఉప్పరబోయిన రాంమ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ అనారోగ్యం వలన ఆసుపత్రికి వెళ్ళేందుకు ప్రయాణంలో ఉన్న సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళనాయకులు కా..రాజన్న, జీవన్, దేవ్ రెడ్డిలతో పాటు మరొకరిని గత రాత్రి పోలీసులు వరంగల్ జిల్లా సరిహద్దుల్లో అక్రమంగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టాకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలి అని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటి ప్రభుత్వాని డిమాండ్ చేస్తుందన్నారు . మా పార్టీ బలమైన ప్రజా పునాది కలిగిన ఉమ్మడి ఖమ్మం - వరంగల్ ఏజెన్సీ ప్రాంతాల్లో కేంద్ర,రాష్ట్ర పోలీసు బలగాలు ప్రజలకు అండగా నిలబడిన మా పార్టీ ప్రతిఘటన దళాలను కూంబింగ్ పేరా వెంటాడుతూ నాయకత్వాన్ని, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏజెన్సీ గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గత కొంతకాలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రకటిత నిర్బంధాన్ని కొనసాగిస్తూ మా పార్టీని దెబ్బ తీయాలని ఉద్దేశంతోనే ఈ చర్యలకు పాల్పడుతున్నాయన్నారు. అందులో భాగంగానే గత రెండు నెలల క్రితం మా పార్టీపై పూసపల్లి కుట్ర కేసు మోపారు. అందులో భాగంగానే గత రాత్రి అనారోగ్యంతో ప్రయాణంలో నిరాయుధులుగా ఉన్న మా పార్టీ దళ నాయకులు కామ్రేడ్ రాజన్న, జీవన్, దేవి రెడ్డి లతో పాటు మరొకరిని అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. వీరికి ఎలాంటి ప్రాణాహాన్ని తలపెట్టకుండా తక్షణమే కోర్టులో హాజరు పరచాలని, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగుతున్న కుంబింగ్ ను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు మరోసారి తెలిపారు.

## పుచ్చలపల్లి సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

**- సిపిఎం మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల పార్టీ నాయకులు పాల్గొని సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలూరి రామిరెడ్డి మాట్లాడుతూ... పుచ్చలపల్లి సుందరయ్య బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించారన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటాలు నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించారన్నారు. తాను మరణిస్తూ కూడా తనకున్న ఆస్తులను సైతం పేదవాడికే చెందాలంటూ వీలునామా రాసి తుది శ్వాస విడిచారన్నారు. అంతటి మహా మూర్తి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కమిటీ సభ్యులు పెద్దిన్ని వేణు, రాయిరాజా, రామడుగు వెంకటాచారి, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, గోగుల తిరుమలయ్య, సభ్యులు దాసరి సీతారాములు, మహిళా సంఘం నాయకురాలు చైతున్ బేగం, అబ్దుల్ రహిమాన్, పోట్రూ భద్రరావు, కాక హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటీలో అడ్మీషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి

**-పూర్తి స్థాయిలో వైస్ ఛాన్సలర్ ను నియమించాలి**

**-మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఏర్పాటైన బాసర ట్రిపుల్ ఐటీలో అడ్మీషన్ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని భద్రాద్రి కొత్తగూడెం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. 10 వ తరగతి ఫలితాలు విడుదలై 20 రోజులు గడిచిందని, మరో 20 రోజుల్లో నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నా , నేటి వరకు అధికారులు అడ్మిషన్ల ఊసెత్తకపోవటం పలు అనుమానాలు తావిస్తుందన్నారు. అదేవిధంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైస్ ఛాన్సలర్ నియమించకపోవడంతో, విద్యా వ్యవస్థ, పరిపాలన గాడి తప్పిందని, విద్యార్థుల బోజనంలో పురుగులు రావటం, పలుమార్లు అస్తస్థతకు గురై ఆసుపత్రుల పాలవ్వటమే కాకుండా ట్రిపుల్ ఐటి ముందు ధర్నాలు చేసిన సంఘటనలు కూడా అనేకం ఉన్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైస్ ఛాన్సలర్ ను నియమించడంతో పాటు, అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మల్లన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి


**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్, మిత్రపక్షాలు బలపరుస్తున్న అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్తిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, నాగ సీతారాములు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, తూము చౌదరి, వాసిరెడ్డి మురళి, లక్ష్మీ ప్రసన్న, త్రివేది, బాల శౌరి, కోనేరు చిన్ని, భూక్య దాస్రు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, రత్నకుమారి, బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని సుజాత

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలకేంద్రంలోని హై స్కూల్ సెంటర్ లో తోట బాబు-ప్రమీల దంపతుల ప్రథమ పుత్రిక చి" దివ్య శ్రీ పుష్పలంకరణ వేడుకలో ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి షరీఫుద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్, గొల్లగూడెం ఎంపీటీసీ ఎనిక రవిబాబు, జగదీశ్, తదితరుల పాల్గొన్నారు.



## రాకేష్ రెడ్డి గెలుపు కోసం నేడు ఇల్లందులో కేటీఆర్ సభ

**- స్థల పరిశీలన చేసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలవకుంట్ల తారక రామారావు నేడు ఇల్లందు లో సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ శాసన సభ్యురాలు జెకె కాలనీ సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ ను ఎంపిక చేసి పనులను పర్యవేక్షిస్తున్నారు. అదేవిధంగా తమ నేత కేటీఆర్ కు ఘనంగా స్వాగతం పలకడానికి ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని హరిప్రియ అన్నారు. ఈ నేపద్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీర్వాదంతో పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిపించాలని కోరారు. నేడు జరిగే కేటీఆర్ సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన పట్టబద్రులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు దిండిగాల రాజేందర్, శిలువేరి సత్యనారాయణ, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు శీలం రమేష్, కౌన్సిలర్ జే కే శ్రీను, టేకులపల్లి నాయకులు లక్కినేని సురేందర్,టీబీజీకేఎస్ నాయకులు ఎస్. రంగనాథ్, పార్టీ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, ఎస్కే నభి, ఖమ్మంపాటి రేణుక, బయ్యారం మండల పార్టీ అధ్యక్షులు తాత గణేష్, గి న్నారపు రాజేష్, గీ న్నారపు మహేందర్, తదితరులు ఉన్నారు.



## మల్లన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )- ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్, మిత్రపక్షాలు బలపరుస్తున్న అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్తిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, నాగ సీతారాములు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల చంద్రశేఖర్, ఆళ్ల మురళి, తూము చౌదరి, వాసిరెడ్డి మురళి, లక్ష్మీ ప్రసన్న, త్రివేది, బాల శౌరి, కోనేరు చిన్ని, భూక్య దాస్రు, జక్కుల రాములు, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, గెడ్డాడు నగేష్, రత్నకుమారి, బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

**దేవుడు ఎప్పుడు మన ఆపి తాగేది కాదు అని మీరు చెప్పింది**

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకుపోవాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం బూర్గంపాడు మండల కేంద్రంతో పాటు సారపాకలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కార్యాలయాల ఎదుట జెండా ఆవిష్కరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మళ్లీ కులవ్యవస్థ ఉద్యమిస్తుందని, పుచ్చలపల్లి కులనిర్మూలనకు అనేక ప్రజాసంఘాలతో పోరాటాలు చేసి ప్రజలు ఐక్యంగా ఉండాలని ఉద్యమించారన్నారు. కార్మికులు, రైతులు, చిన్నచితకా వ్యాపారులు అందరూ కలిసి పెట్టుబడి వ్యవస్థపై పోరాటం చేయాలని, సామాన్య ప్రజలు ఐక్యతతో ఉద్యమించి బలాన్ని పెంచుకునే సమయంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజిని, బయ్యా రాము, కనకం వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు, బర్ల తిరుపతయ్య, శ్యామల అజయ్కుమార్, కొమర్రాజు సత్యనారాయణ, చందర్రావు, ఎస్ కె.హుస్సేన్, ఎస్కె. అబ్బుగార్, బత్తుల గోపాలరావు, ఎస్కో.పాషా, సురేష్, యాకోబ్, దమయంతి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# చేతులెత్తేసిన ఓం శ్రీ సాయిరాం ఫైనాన్స్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భూనిర్వాసితుల నుండి ఓం శ్రీ సాయిరాం ఫైనాన్స్ కంపెనీ అధిక వడ్డీలు ఆశ చూపి దాదాపు రూ. 150 కోట్లు వసూలు చేసి చేతులెత్తేసిన కంపెనీ డైరెక్టర్లలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృాఎష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో బాధితులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... వనపర్తి జిల్లా, రేవెళ్ల మండలం ,బండి రావిపాకుల గ్రామం, పరిసర ప్రాంతాలలోని దాదావు 20 గ్రామాల ప్రజలను అధిక వడ్డీ పేరిట ఓం శ్రీ సాయిరాం ఫైనాన్స్ కంపెనీ చైర్మన్ సాయిబాబా డబ్బులు కట్టించుకున్నాడని అన్నారు. వీరికి వడ్డీ, అసలు చెల్లించకుండా గత మూడు సంవత్సరాలుగా తప్పించుకు తిరుగుతున్నాడని చెప్పారు. వీరంతా వెనుకబడిన బీసీ, ఎస్సీ కులాల ప్రజలు కావడంతో అగ్రకులానికి చెందిన చైర్మన్ కులం పేరిట దూషిస్తూ వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఇతనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన జిల్లా ఎస్పీ, స్థానిక సీఐ, ఎస్సైలు సైతం బాధితులకు న్యాయం చేయడం లేదని వెల్లడించారు. బాధితులు స్టేషన్కు వెళ్తే పోలీస్ అధికారులు వారిని బెదిరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. స్థానిక రాజకీయ నాయకులు, గత ప్రభుత్వంలోని మంత్రి... ఫైనాన్స్ కంపెనీకి వత్తాసు పలుకుతూ, బలహీన వర్గాల ప్రజలకు అన్యాయం చేయడం తగదని హెచ్చరించారు. అగ్రకులాల బాధితులకు డబ్బులు చెల్లించిన కంపెనీ చైర్మన్, బలహీన వర్గాల వారిని చిన్నచూవు చూడటం అణిచివేతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ 2500 మంది బీసీ ,ఎస్సీ వర్గాల బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఫైనాన్స్ కంపెనీ పై చర్యలు తీసుకొని బాధితులకు డబ్బులు అందేలా న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే బీసీ సంక్షేమ సంఘం తరవున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మేరు సంఘం నాయకులు శ్రీనివాస్ ,రాజేందర్ ముదిరాజ్, కృాఎష్ణమూర్తి , భాగ్యలక్ష్మి, జ్యోతి, బలరాం ,పర్వతాలు బాధితులు రాము, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు

# భార్య వేధింపుల నుండి రక్షణ కల్పించండి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భార్య నుండి తనకు , తన తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని ... రక్షణ కల్పించాలంటూ ఓ బాధిత భర్త పోలీసులను వేడుకున్నారు. పెళ్ళైనప్పటి నుండి తనను మానసికంగా , శారీరకంగా హింసిస్తుందని బాధితుడు టెమూజియన్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆదివారం హైదర్ గూడ లోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఒంటిపై భార్య చేసిన గాయాలను చూపిస్తూ , మీడియాతో తన గోడును చెప్పుకున్నాడు. ఏపీ అమలాపురం కు చెందిన టెమూజియన్ కు రాజోలు కు చెందిన లక్ష్మీ గౌతమితో ఏడేళ్ల క్రితం పెళ్లి జరిగినట్లు తెలిపాడు. మల్లారెడ్డి కాలేజీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్ చేస్తూ , భార్యతో కలిసి అల్వాల్ లో నివాసం ఉంటున్నట్లు వివరించాడు. తమకు ఐదేళ్ల కొడుకు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే పెళ్లైనప్పటి నుండి తనను అకారణంగా హింసిస్తుందని తెలిపాడు. పలుమార్లు పెద్దవాళ్ళ సమక్షంలో మాట్లాడిన ఆమె తీరు మారలేదన్నారు. ఇటీవల తనను చంపేందుకు కత్తితో దాడి చేసినట్లు తెలిపాడు. ఈ విషయంపై స్థానిక అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని... అయితే పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. మహిళలకు ఒక చట్టం , వురుషులకు ఒక చట్టం ఉంటుందా అని ప్రశ్నించారు. తాను నిన్నటి నుండి ఇంటికి వెళ్లలేదని , వెళ్తే తన భార్య మళ్ళీ దాడి చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశాడు. పోలీసులు తన భార్యపై కేసు నమోదు చేసి , తనకు రక్షణ కల్పించాలని బాధిత భర్త వేడుకున్నాడు.

# ఘనంగా ఉజ్జయిని మహంకాళి విగ్రహపునః ప్రతిష్ఠ మహోత్సవం

ఆల్వాల్ మేజర్ న్యూస్ : ఆల్వాల్ లోని అంబేద్కర్ నగర్, సిటిజెన్ కాలనీ ఉజ్జయిని మహంకాళి సహిత నల్ల పోచమ్మ దేవాలయంలో లో ఘనం గా ఉజ్జయిని మహంకాళి అమ్మవారి విగ్రహ వునః ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు.గత మూడు రోజులుగా ఆలయంలో చండి యాగం, యంత్రం వూజ, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట తో ఆదివారం తో ముగి శాయి.ఈ కార్యక్రమాలకు స్థానిక కాలనీ వాసులతో పాటు చుట్టూ ప్రక్కల కాలనీ వాసులు పెద్ద సంఖ్యలోభక్తులు హాజరై ప్రత్యేక వూజల్లో పాల్గొన్నారు. దేవాలయం ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలోకమిటీ సభ్యులు శ్రీనివాస్, సాయికుమార్, శ్యామ్, నవీన్, ఆనంద్, మధు తదితరులు పాల్గొన్నారు.



# నేపాల్ దేశంలోని శ్రీ పశుపతినాథ్ దేవాలయాన్ని సందర్శించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా నగరంనుంచి బయలుదేరి నేపాల్ ఖాట్మండులోని చారిత్రాత్మకమైన శ్రీపశుపతినాథ్ దేవాలయాన్ని దర్శించుకుని,అక్కడి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీజగన్నాథ్ మధ్వ దాస్ ఝురాలో భాగంగా నిర్వహించిన నేపాల్ దేశం ఖాట్మండులోని ముక్తినాథ్ ఓఖరా యాత్రలో శ్రీస్వామిజీ చేత నగరానికి చెందిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు రమేష్ రిధేష్ జాగిర్దార్, ప్రశాంత్ అగర్వాల్, మహావీర్ ప్రసాద్‌జీ అగర్వాల్, గులాబ్ చంద్‌జీ దేవ్‌డా,నవ్‌నీత్ చౌదరి,మంగిలాల్ ప్రజాపతిలు నేపాల్ దేశంలో జరిగిన ముక్తినాథ్ ఓఖరా యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి స్వామిజీని దర్శించుకుని,ఆయన చేత ప్రత్యేకంగా ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం వారుకల్పి ప్రత్యేక సమావేశంను నిర్వహించారు.

## టిఎస్ స్థానంలో టి.జి.

# తక్షణమే అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎస్. స్థానంలో టి.జి.ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే "టి.ఎస్." స్థానంలో టి.జి.ని వినియోగించేందుకు కేంద్రం తగిన అనుమతిని ఇస్తూ తగిన గెజిట్‌ను జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంనుంచి శుక్రవారం తగిన ఉత్వర్వులు వెలువడ్డాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు,పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తిగల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్‌లు,ఆన్‌లైన్ ప్లాట్ ఫారమ్‌లు, ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లుసైతం తెలంగాణ కోడ్‌ను టి.ఎస్.బదులుగా టి.జి.ని వాడాలని ఆయన సూచించారు. లెటర్ హెడ్లు,రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్‌సైట్లు,ఆన్‌లైన్ ఫ్లాట్ ఫార్మ్,పాలసీ పేపర్లు, జి.వో.లు, ఇతర అధికా రిక కమ్యూనికేషన్లన్నింటిపై టి.ఎస్. స్థానంలో టి.జి.గా మార్చాలని ఆయన పేర్కొ న్నారు. ప్రభుత్వ శాఖలద్వారా నిర్వహించే ఉత్తర,ప్రత్యుత్తరాలలో టి.ఎస్.కు బదు లుగా టి.జి.ని ముద్రించాలని ఆయన సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్య లపై ఈ నెల 25వ తేదిలోపు అన్ని శాఖల జిల్లా అధికారులు తగిన నివేదికలు పం పాలని, ఆ నివేదికలు క్రోఢీకరించి, ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టరు తెలిపారు.

# మంగంపల్లి స్వర్ణ సంగీత శిక్షణ క్లాసులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కర్ణాటక సంగీతంలో అత్యంత ముఖ్యమైన భాగం మనోధర్మ సంగీతం.ఇందులో అత్యంత కీలకమైన భాగాలైన రాగాలాపన, స్వరకల్పన, తానం, పల్లవి విషయాల్లో చక్కటి విస్తృతమైన వివరణ సహిత శిక్షణ అందిస్తున్నారు మంగళంపల్లి స్వర్ణ సంగీత గురువు. జూన్2 ఆదివారం సాయంత్రం 6గం.-రా. 8గం. లవరకు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తున్నట్లు మంగళంపల్లి స్వర్ణ తెలిపారు. వివరాలకు 98490 37427 నెంబర్‌కు సంప్రదించాలని ఆమె తెలిపారు. రెగ్యులర్‌గా ఆఫ్‌లైన్‌లో కూడా శిక్షణ ఇస్తున్నామన్నారు. అమరగాయకుడు ఘంటసాల 'జగదేకవీరుని కథ' సినిమాలో పాడిన 'శివశంకరి శివానంద లహరి', మధుర గాయకుడు బాలు 'భైరవ దీపం' సినిమాలో పాడిన' 'శ్రీతుంబుర నారద నాదామృతం' పాట, మంగళంపల్లి బాలమురళీకృష్ణ 'మేఘసందేశం' చిత్రంలో పాడిన పాట 'పాడనా పాట కళ్యాణిగా' ..ఈ మూడు పాటలను మంగళంపల్లి స్వర్ణవేదికలపై ఆలపిస్తూ ఆ పాటలకు మరింత కీర్తినిచ్చేందుకు కృషిచేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో సంగీత క్లాసులు నిర్వహిస్తూ , దేశంలోని అన్ని దేవాలయాల్లో కచేరీలు నిర్వహించాలనే సంకల్పంతో మంగళంపల్లి స్వర్ణ సంగీత సాధన చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు!

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072